**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.11-05-2026న సోమవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/5- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి షాపు నెం.3, 39, 30, 41లను జనరల్ కేటగిరీ వారికి, షాపు నెం.49ను షెడ్యూల్ కులముల (SC) వారికి లీజు పద్ధతిపై కేటాయించుటకు ది.14-03-2026 న దినపత్రిక నందు టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము, పై తెలిపిన షాపులకు సంబంధించిన లీజు వివరములను టెండరుదారులు టెండర్లు వేయుటకు వీలుగా ఈ-ఆక్షన్ పోర్టల్ నందు అప్ లోడ్ చేయడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము, ది.30-03-2026న ఈ-కొనుగోలు (e-Konugolu Portal) ఆన్లైన్ పోర్టల్ ను తెరవగా, షాపు నెం.49 (SC)నకు మాత్రమే ఏడుగురు (7) బిడ్డర్లు టెండర్లు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, షెడ్యూల్ కులముల ధృవ పత్రం మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములను సమర్పించియున్నందున, పై తెలిపిన బిడ్డర్లు ఈ-కొనుగోలు పోర్టల్ నందు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు ఈ-కొనుగోలు పోర్టల్ (e-Konugolu Portal) నందు ది.02-04-2026న జరిగిన టెండరు-కం-బహిరంగ వేలము నందు షాపు నెం.49 (SC)నకు పాల్గొనిన సదరు బిడ్డర్ల వివరములు మరియు వారు కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి షాపు నెం.49(SC), (Tender ID No.25684):**

| వ నెం. | షాపు నెం. & విస్తీర్ణము చ.అ. లలో | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | ఈ-టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | ఈ-ఆక్షన్ లో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 49 (SC) & 144 చ.అ.లు (Tender ID:25684) | Kukkala Babu Rao, S/o K.Seshu Kumar, Vijayawada. Cell No.9848864358. | 4,45,824/- | -- | **30,35,824/-** | 1,11,500/- | 360/- | H1 Bidder |
| 2 | | Sunil Kumar Mudunuru, S/o Agamana Raju, G.Konduru, Vijayawada Rural. Cell No.8074877143. | 4,45,824/- | 21,00,000/- | 30,30,824/- | 1,11,500/- | 360/- | H2 Bidder |
| 3 | | Tokala Syam Kumar, S/o T.Ananda Rao, VJA. Cell No.9885677899. | 4,45,824/- | -- | **28,95,824/-** | 1,11,500/- | 360/- | -- |
| 4 | | Mulpuru Indira, W/o M.Satish, Nunna. Cell No.9113601218. | 4,45,824/- | **22,60,000/-** | 27,10,824/- | 1,11,500/- | 360/- | -- |
| 5 | | Manchala Baburao, S/o M.Bhaskara Rao, VJA. Cell No.9492871700 | 4,45,824/- | 19,50,000/- | **23,80,824/-** | 1,11,500/- | 360/- | -- |
| 6 | | Godavarthi Sumanth, S/o G.Suryaprakasa Rao, VJA. Cell No.91000235002. | 4,45,824/- | 21,50,000/- | **23,60,824/-** | 1,11,500/- | 360/- | |
| 7 | | Anil Kumar Jaldi, S/o Ratnam Jaldi, VJA. Cell No.8885555337 | 4,45,824/- | -- | **4,55,824/-** | 1,11,500/- | 360/- | |

పై తెలిపిన పట్టిక నందు, ఇందిరాగాంధి మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి షాపు నెం.49 (SC)నకు ఈ-ఆక్షన్ నందు రూ.30,35,824/-లను శ్రీ కుక్కల బాబురావు, S/o. కె.శేషుకుమార్ హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసి హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నందున, సదరు టెండరును ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేసిన తదుపరి సదరు షాపును స్వాధీనపరచబడును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. . | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6 నెలల అద్దె) రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 49 (SC) & (Tender ID:25684) | Kukkala Babu Rao, S/o K.Seshu Kumar, Vijayawada. Cell No.9848864358. | 30,35,824/- | 1,11,500/- | 29,24,324/- | 5,46,448/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 2,160/- (నెల అద్దె రూ.360 X 6) |

కావున, ఇందిరాగాంధి మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి షాపు నెం.49 (SC)నకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ కుక్కల బాబురావు, S/o కె.శేషుకుమార్ వారికి పై పట్టికలో తెలియజేసిన విధముగా చెల్లింపు చేసిన తదుపరి, సదరు షాపుకు నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది .

(Rc.N5-113386/2025 – E.No.98877)

11/5/26

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

11/05/26

11.5.26

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టర్ NTR ,జిల్లా వారికి.

నకలుఅందరు అధికారులకు :,

: ,, కమీషనరు గారి టేబుల్ నకు.

: ,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 11-05-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయి సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.11-05-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయి సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

11/5/26

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.11-05-2026న జరిగిన స్థాయి సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 5 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

11/5/26

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.